COTTAGE INDUSTRY

Latest Cottage Industry book consists of complete description of Various small scale profitable industries with sources of machineries and raw material. price Rs. eight postage Rs. 1. Cottage Industry (V. E – 152) post box 1262 Angoori Bagh, Delhi.

ఏజెంట్లు కావలెను

అర్థనీయమైన డిజైనులలో మా అర్ఫాటి క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఎజెంట్లు కావలెను. మంచి కమీషను. వివరాలకు 25 నయాపైసల స్టాంపుతో వ్రాయండి.

Ajanta Art Calendar Mfg, Co.
P. B. 255, Madras - 1
OR
P. B. 962 Calcutta - 1



ప్రపంచములోనేను ఏటిక్కరిని పిచ్చి హెంద్లను గా ఉండనివ్వను. గ్యారంటీగా ఫక్కరోగాలైనా వైద్యముతో గుణమునిచ్చును. ఫదిరోజుల మందు ఖర్చు రు. 2/- వెంటనే ఆయిల్ రు. 8

రాజవేద్ పండిత
మనోహర్‌లాల్ మిశ్ర,
హుస్సేని అలమ్ ఆశ్రమ్
చాక్ హైదరాన్‌ఖాన్, చార్‌మీనార్
హైదరాబాద్ - ఆంధ్రప్రదేశ్.

శూలహారిణి

పరిణామ శూలలకు, లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధి గాంచిన దివ్యౌషధము. పైన్యారి ఎన్నిసంవత్సరముల నుంచియున్నను, ఎంత సోడా వుప్పు సేవించియున్నను, ఏ వయస్సులో యున్నను ఆపరేషన్ లేకనే బాగుజేయబడును.

15 రోజుల మందు ఖరీదు రు 20/- ముందుగా రు 5/ అడ్వాన్సు పంపవలెను.

అనుభవ వైద్యశాల
బ్రాంచి: 177/ గోవిందప్ప నాయక్ వీధి, మద్రాసు—1

స్టాకిస్టులు : జ్యోతి మెడికల్ హాల్, గవర్నరుపేట, విజయవాడ 2
గుడివాడ హనుమంతరావు, తెనాలి
పద్మనాభ మెడికల్‌స్టోర్స్ - గుంటూరు-

ప్రకటన

25-8-60 తేదీన కృష్ణాజిల్లా, కపిలేశ్వరపురం పంచాయతీ బిల్లు కలెక్టరు శ్రీ బోనేపల్లి లక్ష్మీపతిరావు పంచాయతీ డబ్బు గన్నవరమునకు బ్రాంచీలో చెల్లించి తిరిగి సాయంత్రము 7-30 గంటలకు కపిలేశ్వరపురమునకు వచ్చుచుండగా గన్నవరం బస్సు స్టాండులో ట్రజరీ ఫ్యాసులుతో చలాయాయున్న జేబు దొంగ యెవరో నన్ను దోచుకొనియొడల దయ చేసి యీ క్రింది అడ్రసువారికి పంపించ ప్రార్థన.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
కపిలేశ్వరపురం పంచాయతీ,
కృష్ణాజిల్లా

ANDHRA UNIVERSITY NOTIFICATION

The ensuing Examinations mentioned below will commence on the dates mentioned against them. Candidates who have applied for these Examinations should proceed to the respective centers which they selected three days before the commencement of the Examination and obtain their Hall Tickets in person from the Chief Superintendent of the center concerned producing proper Identification Certificates.

Matriculation, Pre-University, Intermediate, B A., B. Sc, B. Com (N. R. & O. R) Examinations	12th September 1960
Oriental Titles Examination (Preliminary) and Admission Test or Bhasha Praveena Course.	12th September 1960
Oriental Titles Examination (Final)	17th September 1960

(By Order) K. V. Gopalaswamy.
Registrar.

ఆర్థికరంగం:

మన దేశంలోనే మనమాట చెల్లుబడి అవదా?

ప్రభుత్వం చెప్పినది తోసిరాజనడానికి బ్రిటిష్, అమెరికన్ విదేశ చమురు కంపెనీలకు తాహతు ఎక్కడిది?

రష్యా క్రూడ్ ఆయిల్ దిగుమతియత్నం విరమించడంలో అంతర్లీనంగా ఉన్న అవమానకర సమస్యలు

బ్రిటిష్, అమెరికన్ చమురు కంపెనీలు దిగుమతిచేసే క్రూడ్ ఆయిల్ కంటే 20 శాతం చౌకగా సోవియట్ రష్యా క్రూడ్ ఆయిల్ యిస్తానని మనకు వాగ్దానం చేసింది. అందుకు ప్రభుత్వం సంతోషంగా సమ్మతించి సంభాషణలు ప్రారంభించింది. రష్యా క్రూడ్ ఆయిల్‌ను మన దేశంలోవున్న బ్రిటిష్, అమెరికన్ చమురుశుద్ధి కర్మాగారాల్లో శుద్ధి చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశించింది. కాని ప్రభుత్వం చెప్పిన మాటను యీ విదేశీ కంపెనీలు త్రోసిరాజన్నాయి ప్రభుత్వం రష్యా క్రూడ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకొనే యత్నం విరమించింది.

మనది సర్వతంత్ర స్వతంత్రదేశం మన దేశంలో మనమాట చెల్లుబడి కావడం ఈ సర్వతంత్ర స్వతంత్ర ప్రతిపత్తికి గీటురాయి అది లేకపోతే మనదేశ సార్వభౌమాధికారం ఒక హుళక్కి. మనదేశ ప్రయోజనాలు ముందు - ఆతరువాత ఇతరుల ప్రయోజనాలు కావాలి అసలు అందుకేగదా ఈ స్వాతంత్ర్యం!

కాని పదమూడేళ్ళ స్వాతంత్ర్యం అనంతరం మన దేశంలో మనమాట చెల్లుబడి కావడంలేదని మన ముక్కు మీదగుద్ది చెప్పే సంఘటన ఒకటి జరిగింది. మనం చెప్పిన మాటను విదేశ కంపెనీలు త్రోసిపేశాయి. మన జాతీయ గౌరవానికి భంగకరమైన, అవమానకరమైన సంఘటన ఇది!

మనదేశంలో విదేశకంపెనీలు ఇది వరకటినుండి ఉన్నాయి ఇప్పుడు ఒక్కసారిగా పొమ్మంటే పోవు అని ప్రభుత్వం అనవచ్చు మన దేశంలో మనం కట్టుకోలేని కొన్ని పనులు, నిర్వహించలేని పరిశ్రమలు ఏవైనా ఉంటే కొన్ని నిర్వహించుతున్నాయి అని అనవచ్చు కాని తమ ప్రయోజనాలు ముందు, మనప్రయోజనాలు వెనుకకు నెట్టేవిదేశ కంపెనీలను మనం యిక్కడ ఉండటానికి అంగీకరిస్తామా? మనం చెప్పిన మాటను కాదనే కంపెనీలపై తగు చర్య తీసుకొనకుండా వదిలి పెడతామా! అయితే మన దేశ ప్రయోజనాలు ఏమైనట్టు? మన ఆర్థికస్వాతంత్ర్యం సంపాదించాలన్న మాటకు అర్థం ఏమిటి?"

చమురు పరిశ్రమలో పరాధీన స్థితి

మనకు తృతీయప్రణాళిక ఆఖరుకు 1 కోటి 40 లక్షల టన్నుల వరకు చమురు కావాలని అంచనా. విమానాలకు కావలసిన గ్యాసోలిన్ మోటార్లు, లారీలకు కావలసిన పెట్రోలు ట్రాక్టర్లకు, బస్‌లకు కావలసిన డీసిల్ ఆయిలు, క్రూడ్ ఆయిల్, దీపాలకు కిరసనాయిలు, యంత్రాలకు కావలసిన కందెన చమురులు, ఇన్ని రకాలైన రూపాల్లో మనపరిశ్రమలకు, రవాణాకు చమురు, చమురు పదార్థాలు కావాలి. 1956 లో మనం 48 లక్షల టన్నులు, 1959 లో 62 లక్షల 80 వేల టన్నులు చమురు మనదేశంలో వాడుకున్నాము ఇందులో అస్సాంలోని దిగ్బాయి గనులనుండి ప్రస్తుతం 5 లక్షల టన్నులు మాత్రం ఉత్పత్తి అవుతున్నది మిగిలిన దంతా ఇతర దేశాలనుండి దిగుమతి కావలసిందే ఇందుకు ఏటా సుమారు 100 కోట్లు మనం విదేశాలకు ధారపోస్తున్నాము.

అమెరికాకు చెందిన కాల్టెక్స్, స్టాన్‌వాక్ కంపెనీలు, బ్రిటన్‌కు చెందిన బర్మాషెల్ కంపెనీలు ఈ చమురు వ్యాపారాన్ని పూర్తిగా తమ ఆధీనంలో పెట్టుకున్నాయి 1953 లో ప్రారంభించి 1957 నాటికి బర్మాషెల్, స్టాన్‌వాక్ కంపెనీలు ట్రాంబేలోను, కాల్టెక్స్ కంపెనీ విశాఖపట్నంలోను చమురు శుద్ధి కర్మాగారాలు నెలకొల్పి అక్కడే చమురు శుద్ధి కూడా ప్రారంభించాయి మన దేశంలో వున్న విదేశీ కంపెనీలలో పెద్ద పెట్టుబడి యీ మూడు చమురు కంపెనీలదే ఈమూడు శుద్ధి కార్మాగారాలలో సుమారు 63 కోట్ల పెట్టుబడి ఉంది

అంతేకాక ముఖ్య విషయం ఈ మూడు కంపెనీలకే పరిశ్రమపై గుత్తాధికారం ఉండటంవల్ల ధరలను నిర్ణయించడంలో తి యిష్టవచ్చిన విధంగా ఫేసిఅపారు లాభాలు ఆర్జించుచున్నారు. దాదాపు ఎడాదికి పదిహేను కోట్ల రూపాయల లాభం ఆర్జించుచున్నారని అంచనా

చమురుగనుల పరిశోధనకు సోషలిస్టు దేశాల సహాయం

ఇటువంటి పరిస్థితిలో ఈపరిశ్రమలో స్వయం పోషకత్వానికి ప్రాతిపదికగా చమురుగనులపరిశోధనకు సోషలిస్టు దేశాలు ముందుకువచ్చాయి. చైనీయ ప్రణాళికాలంలో సోవియట్, రుమేనియా దేశాలు నూనెగనుల పరిశోధనకు, బీహార్‌లోని బరౌనీలో ఒక చమురుశుద్ధి కేంద్రం, అస్సాంలోని నూనూతిలో మరొక శుద్ధికేంద్రం నెలకొల్పడానికి- మొత్తం 44 కోట్లు అప్పు యిచ్చాయి. సోవియట్, రుమేనియా చమురు పరిశ్రమ నిపుణులు సుమారు 150 మంది జరిపిన పరిశోధనఫలితంగా కాంబే అంకాలేశ్వర్, మొదలైన చోట్ల నూనెగనులు కనుగొనబడ్డాయి. ఈ పరిశోధనలో ఇద్దరు రుమేనియా నిపుణులు ప్రమాదం సంభవించి నదున) తమ ప్రాణాలను అహుతి యిచ్చారు

యిక తృతీయ ప్రణాళికలో కూడ నూనె పరిశ్రమాభివృద్ధికి సోవియట్ దాదాపు 88 కోట్ల రూపాయలు ఇవ్వడానికి అంగీకరించింది దీనితో బాటు శుద్ధి రచిన 15 లక్షల టన్నుల చమురును యివ్వడానికి ఒప్పందం కుదుర్చుకొంది క్రూడా ఆయిలు యివ్వడానికి కూడా తన సంసిద్ధతను తెలియజేసింది. ప్రస్తుతం మనం దిగుమతి చేసుకుంటున్న రేటు కంటే నూటికి 20 వంతుల చౌకగా క్రూడ్ ఆయిల్‌ను యివ్వడానికి ఒప్పుకుంది. అందుకోసమే శ్రీ కె. డి. మాలవీయ జూన్ నెలలో సోవియట్‌తో సంభాషణలు జరపడానికి వెళ్ళారు.

కాని యింతలో మనదేశంలోని ఈ సంభాషణలకు విఘాతంకల్గే పరిణామాలు సంభవించాయి. విదేశీ మూడు కంపెనీలు సోవియట్ క్రూడాయిలును శుద్ధిపరచాలంటే ప్రస్తుత ప్రమాణాలు సరిపోవనీ విస్తరించడానికి అనుమతించాలనీ ముందు అన్నాయి. కాని ఆ తరువాత తాము విశాఖలనుండి (పశ్చిమ ఆసియా, ఇండోనేషియాలనుండి క్రూడ్ ఆయిలు దిగుమతి చేసుకొంటున్నామనీ, కనుక, దానిని ఆప వీలులేదుగనుక సోవియట్ క్రూడ్ ఆయిల్‌ను శుద్ధి చేయజోమని ఖండితంగా చెప్పాయి.

మన దేశానికి అవమానకర స్థితి కాదా?

ట్రాంబే, విశాఖపట్నాలు మన దేశ భూభాగాలు బ్రిటిష్ అమెరికా భూభాగాలు కాదు అక్కడ చెల్లేది మన రాజ్యాంగం కాని, బ్రిటిష్ అమెరికా రాజ్యాంగాలు కాదు. సోవియట్ క్రూడాయిల్‌ను శుద్ధి చేయవలసిందని ప్రభుత్వం ఈ కంపెనీలకు చెప్పి ఉండకపోతే అది వేరే సంగతి. కాని ఒకసారి చెప్పిన తరువాత ఈకంపెనీలు తిరస్కరించడం అంటే భారత ప్రభుత్వ సార్వభౌమాధికారాన్ని అవమానించడమే తప్ప వేరు కాదు.

అంతవరకు ఉత్సాహంతోను చొరవతోను సోవియట్‌తో సంభాషణలు జరిపివచ్చిన శ్రీ కె డి మాలవీయ ఎంత నిస్సహాయ స్థితిలో పడిపోయారంటే, లోక్ సభలో స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగారు ఆయనను ఆదుకోవలసి వచ్చింది.

"శ్రీమాళవీయా : సవ్యస్ క్రూడ్ ఆయిలను శుద్ధిపరచడానికి ఎన్నిచమురు శుద్ధి కేంద్రాలు కంపెనీలు తిరస్కరించిన మాట నిజమే.

శ్రీ టి. బి. విఠలరావు (కమ్యూ) ఈ విదేశ కంపెనీలు ఎల్లాఅంటే అల్లాయనం అంగీకరించవలసిందేనా?

స్పీకరు : ఈ సందర్భాన్ని మంత్రి ఇదివరకే వివరించారు పశ్చిమ దేశాల కంపెనీలు పైప్‌లైనుకంపెనీలు అని తమ యిష్టవచ్చిన ప్రాంతాలనుండి తమకు కావలసిన సంఖ్యగా తెచ్చుకుంటాయి —(ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆగస్టు 9)

అంటే, ఈ విదేశ పైప్‌లైను కంపెనీలు తమ యిష్టవచ్చిన ప్రాంతాలనుండి తమ శుద్ధి కర్మాగారాలకు క్రూడాయిలు తెచ్చుకుంటాయి! యిష్టంవచ్చిన ధరలకు తెచ్చుకుంటాయి. శుద్ధిచేసిన సరకులను యిష్టం వచ్చిన ధరలకు మనమీద రుద్దుతాయి! అయినా మనం ఏమీ అభ్యంతరపెట్టకూడదు. మనమాటకు ఖాతరు చేయకపోయినా ఏమీ అనలేము లేదు! ఎంత అవమానకర స్థితి!

సోవియట్‌ను అగౌరవించడం కాదా?

మన దేశంలోనే చమురు పరిశ్రమ నెలకొల్పడానికి, మన పరాధీన స్థితి తొలగడానికి మన కంతో సాయం చేస్తున్న దేశాన్ని యిది అగౌరవం చేయడం కాదా? సంభాషణలు జరగంలో ఎందుకు ఆపుజేసినట్టు? ధర కిట్టింపు కాకనా? అయితే ఆ విషయం బాహాటంగా చెప్పవచ్చుకదా? శ్రీ మాళవీయను లోక్‌సభ సభ్యులు గుచ్చి గుచ్చి అడిగారు.

శ్రీ మాళవీయ : పశ్చిమ దేశాల కంపెనీలు చమురు ధరలను 11 శాతం తగ్గించడానికి ఒప్పుకున్నాయి కాదా?

శ్రీ సుబ్రహ్మణ్యం త్యాగి : సోవియట్ క్రూడ్ ఆయిల్ ధరతో సమానంగా వుండేటట్టు తగ్గించారా?

శ్రీ మాళవీయ : దీనికి నూటికవాబు లేదు పశ్చిమదేశాల కంపెనీలు నిశాతం తగ్గించాయని చెప్పారు, సోవియట్ క్రూడ్ ఆయిల్ ఏ ధరకు యిస్తానన్నది చెప్పలేదు

సోవియట్ దేశాన్ని భారతప్రభుత్వం హాస్యాస్పదమైన స్థితిలో పెట్టింది. ప్రస్తుతం పశ్చిమరాజ్యాలు దిగుమతి చేసుకొంటున్న ధరకంటే 20 శాతం తక్కువధరకు యిస్తానని మాస్కో సంభాషణలలో సోవియట్ చెప్పినట్లు తెలుస్తూంది. ఇంతే తగ్గించి యిస్తానని చెప్పినపుడు భారతప్రభుత్వం తీసుకోడానికి వెనుదీయడం అంటే అది భారతదేశ పరపతికి నష్టమే గాదు. ఎదటి దేశాన్ని అగౌరవం చేయడం కూడా అవదా? ఇదే అమెరికా, ఇంగ్లండు దేశాలైతే ఏమిచేసేవి? పెట్టుబడిదారీ కంపెనీలు సందరగోళం చేసి భారత దేశాన్ని సల్లురిగాను అల్లరిపెట్టకుండా వూరుకొనేవా?

ఎవరి ప్రయోజనాలను కాపాడినట్లు?

ఈ క్రూడ్ ఆయిల్ దిగుమతిని విరమించుకోవడం మనవలనఎవరిప్రయోజనాలు రక్షించబడ్డాయి? సోవియట్ నుండి క్రూడ్ ఆయిల్ మనం తీసుకోకపోతే సోవియట్‌కు నష్టం ఏమీలేదు ఈ పశ్చిమదేశాల గుత్తి కంపెనీలబాధ నుండి విముక్తి అవడానికి సోవియట్ క్రూడ్ ఆయిల్‌ను సింహళంవంటి దేశాలు కోరుతున్నాయి. ఆ దేశాలకు యివ్వవచ్చు మిగిలిన సోషలిస్టు దేశాలకే పంపుకోవచ్చును. సోవియట్‌కు మిగులు సమస్యలేదు. కాని భారత ప్రభుత్వం విదేశ గుత్త కంపెనీల ప్రయోజనాలముందు, ప్రజల ప్రయోజనాలకు న్యాయం చేసిందా?

ఇటువంటి పరిస్థితిలో ఈ పడటానికి, విదేశీ కంపెనీల చేతుల్లో ఇంత అవమానం పొందడానికి, మనదేశంలో మనమాట చెల్లనిస్థితి తెచ్చుకోడానికి కారణం ఏమిటి!

భారత ప్రభుత్వం ఈ మూడు కంపెనీలకు కొన్ని అవమానకరమైన, మనదేశ స్వతంత్రత్వానికి భంగకరమైన హామీలుయిస్తూ ఒప్పందాలుచేసుకుంది 1951లో బర్మాషెల్, స్టాండర్డ్ వ్యాక్యూమ్ కంపెనీలతోను, 1953లో కాల్టెక్స్‌తోను శుద్ధి కర్మాగారాల స్థాపన విషయంలో చేసుకున్న ఒప్పందాలలో ఈ క్రింది షరతులున్నాయి

1) ఈ కర్మాగారాలను 25 సంవత్సరాల వరకు జాతీయం చేయకూడదు. (2 ఈ శుద్ధి కర్మాగారాలకు కావలసిన క్రూడ్ ఆయిల్‌ను తమకు ఎక్కడ ఇష్టమైతే అక్కడనుండి సరఫరా చేసుకోవచ్చును. ఇందులో ప్రభుత్వానికి ఎంతమాత్రం జోక్యం లేదు. ఈ దిగుమతులకు అవసరమైన విదేశీయారాన్ని యివ్వాలి 3) ఒక వేళ భారతదేశంలో ఉత్పత్తిచేయబడిన క్రూడ్‌ఆయిల్ అయినప్పటికీ దానిని కొని వాడాలనే బాధ్యత ఏమీ లేదు 4) శుద్ధిపరచిన చమురు, ఇతరపదార్థాలను తమ యిచ్ఛవచ్చినవిధంగా పంపకం చేసుకోవచ్చును. 5) ఎగుమతి పన్నులు విధించరాదు.

ఇన్ని అవమానకర షరతులతో బాటు భారతప్రభుత్వం ఈ మూడుశుద్ధి కర్మాగారాలకు రైల్వే, డాక్, హార్బరు, నీరు, విద్యుచ్ఛక్తి మొదలైన సౌకర్యాలను తన స్వంత ఖర్చులతో చేసిపెట్టింది.

ఈ అవమానకరమైన షరతులను భారత ప్రభుత్వం రద్దుచేసుకోవాలి. ఈ షరతులు భారత పారిశ్రామికాభివృద్ధి-క్రమబద్ధం పట్టానికి విరుద్ధమైన షరతులు. అసలు 1948 పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకారం చమురు పరిశ్రమను ప్రభుత్వరంగంలోనే అభివృద్ధిచేయాలి కాని ప్రైవేటు రంగం సహకారం తీసుకోవాలనే నిబంధనను పురస్కరించుకొని మొత్తం పరిశ్రమంతా ఈ విదేశ గుత్త కంపెనీలస్వాధీనం చేశారు ఈ కంపెనీలతో చేసుకొన్న ఒప్పందం మనజాతీయగౌరవానికి, అధికారానికి భంగకరమైన పరిస్థితులను తెచ్చి పెట్టింది. ఇది మనస్వతంత్ర ఆర్థిక విధానానికి తీరని అటంకమే గాక మన దేశపుకోభివృద్ధికి నిస్స్వార్థంగా సోషలిస్టుదేశాలుయిస్తున్న సహాయాన్ని కూడా తీసుకోలేని కోచనీయస్థితిలో పెడుతూంది. అందుచేత ఈఅవమానకర ఒప్పందాలకు స్వస్తిచెప్పేటట్టుచేయడం నేటి కర్తవ్యం అతి చిన్న దేశమైన క్యూబా, సోవియట్ క్రూడ్ ఆయిలును శుద్ధిపరచనని బ్రిటిష్, అమెరికా కంపెనీలు తలాయిస్తే వాటిని స్వాధీనం చేసుకొని తానే నడిపిస్తూంది. నిన్నగాక మొన్న కన్నుకెరచిన క్యూబా కంటే మనం తీసిపోయామా?

ఆగస్టు 25 పరకాల

ప్రపంచం

విద్యార్థుల సంఖ్య

యునెస్కో అందించిన సమాచారాన్ని బట్టి ప్రపంచంలో ప్రస్తుతం జీవించిఉన్న బడికి వయస్సు గలవారు (5-9 సంవత్సరాలమధ్య వయస్సుగల) పిల్లలు 55 కోట్లు వారిలో నూటికి 30 మంది ప్రాథమిక పాఠశాలలకూ, 7 మంది సెకండరీ పాఠశాలలకూ వెళ్తారు. 63 మంది ఏ పాఠశాలకూ వెళ్ళనివారున్నారు. ప్రాథమిక విద్య పూర్తిచేయగానే పాఠశాలలకు వెళ్ళకుండా మానివేసేవారు నూటికి 79 నూటికి 18 మంది హైస్కూల్లోనో. కళాశాలలోనో, విశ్వవిద్యాలయంలోనో ఉన్నత విద్య నభ్యసిస్తున్నారు.

స్వీకారం

'చేసిన పాపం కాశికి వెళ్ళింది'

నాటకం.

రచన : శ్రీ కొడాలి గోపాలరావు
వెంకటేశ్వర పల్లికేమన్న, విజయవాడ1

* * *

'రారాజు'

రచన :

శ్రీముసిగొండజ్వాలాపతిలింగశాస్త్రి అయ్యగారు

ఈయని. వెల : రు 0-12-0'

మూలపదార్థాలు :

8. అల్యూమినియం

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

అల్యూమినం (లేక అల్యూమినియం) సరికొత్త లోహాలలో చేరినది ఇది ఈశతాబ్దంలో ఉపయోగంలోకి వచ్చిన లోహం అయినప్పటికీ భూమిపైకల పొరలో సిలికాన్ తరువాత విస్తృతంగా ఉండే మూలపదార్థం ఇది-ఇనుముకన్నా ఇదే హెచ్చుగా ఉన్నది

భూఖండాలకు దిగువగా భూమి నంతా ఆవరించి ఒక రాతిపొర వున్నది. ఈ పొరలో ఏర్పడిన వడకలే పర్వతాలు. ఈ రాతిపొర మందం 60 మైళ్ళకు పైబడి ఉన్నదని శాస్త్రవేత్తల అంచనా. ఈ రాతిపొరలో సిలికాన్, అల్యూమినంలు ప్రాణవాయువుతో చేరి ఉన్నాయి. అందుకనే ఈ రాతిని "సియాల్" సి+ అల్) రాతిపటిక అంటారు.

నీరూ, గాలీ చేరి రాతిని అరగదీసి మట్టిని తయారుచేస్తున్నట్టు మనకు తెలుసు. ఈ మట్టిలో అల్యూమినం ఉంటుంది. అయితే మట్టినుంచి అల్యూమినం తీయటం సులువు కాదు.

"అల్యూమినం" రూపంలో అల్యూమినం ప్రాణవాయువుతో చేరి ఆక్సైడ్ ఖనిజ రూపాలలో లభ్యమవుతున్నది. ఇందులో "కురువిందం" అనేది ఒక ఖనిజం; ఇది చాలా గట్టిగానూ, అమితానందంగానూ ఉంటుంది కొన్ని అల్యూమిన ఖనిజాలు గాజులాగా ఉండి, కొద్దిగా ఇతర మలినాలు చేరటంచేత రంగుతో కూడి కొనియుంటాయి. ఇవి రత్నాలలో జరుగుతాయి అతి సూక్ష్మంగా ఇనుముగాని, క్రోమియంలుగాని, టైటానియంగాని చేరేసరికల్లా అల్యూమినంకు ఏదో ఒక చక్కని రంగు ఏర్పడుతుంది కెంపులూ, ఇంద్ర నీలాలూ ఇలా ఏర్పడినవే మణులే.

అల్యూమిన స్ఫటికాలు గట్టితనంలో వజ్రం తరువాత చెప్పుకోదగినవి అందుచేత ఈ పదార్థం పరిశ్రమలో విరివిగా ఉపయోగపడుతున్నది లోహపు వస్తువులను నునుపు చెయ్యటానికి ఉపయోగించే "ఎమెరీ" కురువిందంతో ఇతర పదార్థాలు చేసి తయారుచేస్తారు.

కురువిందం ప్రకృతిలో పరిమితంగా లభ్యమవుతుంది నీలం వైనదీ; అందుచేత అల్యూమినమును దాని నుంచి తయారు చెయ్యాలి

మానవుడు ఆదికాలం నుంచి కూడా శిలలనూ, అల్యూమినం చేరిన ఖనిజాలనూ సమస్తమైన అవసరాలకు వినియోగించుకుంటూకూడా అల్యూమినం లోహం గురించి ఏమీ తెలుసుకోలేదు ఎందుకంటే అల్యూమినం మూలపదార్థం రూపంలో ప్రకృతిలో లభ్యం కాదు. దాని లవణాలలో ఏ కొద్దిదానికీ అల్యూమినం లక్షణాలు లేవు.

125 ఏళ్ళక్రితం కెండెని పోలిన అల్యూమినం కొద్ది మొత్తంలో అతి కష్టంమీద తయారు చేయబడినప్పుడు మానవ నాగరికతలో ఇది ప్రముఖపాత్ర వహిస్తుందని ఎవరూ అనుకోలేదు.

అల్యూమినం లోహం ఉత్పత్తికి నుడిపదార్థంగా ఉపయోగపడినది బాక్సైట్ అనే ఖనిజం; అందులో అల్యూమినం సగం లగాయతు మూడు వంతులదాకా ఉంటుంది.

నూరేళ్ళక్రితం అల్యూమినం చాలా ఖరీదైన లోహం-వీశె యాభై, అరవై రూపాయలు దాకా ఉండేదట. కాని విద్యుచ్ఛక్తి సహాయంతో దీన్ని విరివిగా తయారు చెయ్యటం ప్రారంభించాక అల్యూమినియంతో గిన్నెలూ, చెంబులూ, ఇతర గృహపరికరాలూ తయారయ్యాయి ఈ కాలంలోకూడా అల్యూమినం పాత్ర సాంకుగ్రి లేని ఇల్లంటూ ఉండదు అల్యూమినం పాత్రల ఉపయోగం మన కు తెలుసు. అవి తేలికగా ఉంటాయి, సులువుగా కిలంపట్టవు, దృఢంగా ఉంటాయి

ఈ లోహానికి ఒక చిత్రమైన రసాయనిక స్వభావంఉన్నది. అది ప్రాణవాయువుతో సంయోగం పొందేటప్పుడు పెద్దమొత్తంలో వేడిని విడుదల చేస్తుంది; ఈ వేడిని "ఖనిజ పాకానికి" పరిశ్రమలో వినియోగిస్తున్నారు (ఖనిజ పాకమంటే ఖనిజాలను కరిగించి వాటినుంచి శుద్ధమైన లోహాలను తయారు చెయ్యటం,) థైటానియం, వీనాడియం, క్రోమియం, మాంగనీస్ మొదలైన లోహాలు కరిగించటానికి ఈ పద్ధతి ఉపయోగపడుతున్నది

ప్రాణవాయువుతో చేరి ఉన్న ఇనుము (ఇనుము తాలూకు ఆక్సయిడు)తో అల్యూమినం పొడికల గలిపి మెగ్నీషియం రిబ్బను (దీపావళి బాణాల్లో తీగె, తెల్లటి కాంతితో కళ్లు చెదిరేలాగా కాలుతుంది) వెలిగించి అంటించి నట్టయితే చూసుండగానే అపారమైనవేడి పుట్టుకొస్తుంది. ఇనుముతో చేరి ఉండిన ప్రాణవాయువు అల్యూమినంతో సంయోగం పొందుతుంది; దాని ఫలితంగా 3 వేల డిగ్రీల వేడి ఉత్పత్తి అయి ఇనుము ద్రవించుతుంది ఇనుము ఆక్సయిడుతో అల్యూమినంపొడి చేర్చి తయారుచేసే మిశ్రమ పదార్థాన్ని "థర్మైట్" అంటారు. ఈ పదార్థం తుక్కును "కాల్డ్ చెయ్యటానికి ఉపయోగిస్తారు. గత యుద్ధములో దీన్ని బాంబులలోకూడా ఉపయోగించారు. అది "అగ్గి బాంబులు."

అల్యూమినంతో ఈనాడు ఎన్నో మిశ్రమలోహాలు తయారుచేసి వాటితో విమానాలూ, రైలు పెట్టెలూ, యుద్ధనౌకలూ, ఎలెక్ట్రిక్ వాహనాలూ, పంపులూ, సెర్చిలైట్ ఫలకాలూ తయారుచేస్తున్నారు.

స్వచ్ఛమైన అల్యూమినంను "స్ఫటికీకరించి" నకలు కెంపులూ, నీలాలూ తయారు చేస్తున్నారు. ఇవి సహజమైన మణులకు ఏ విధంగానూ తీసిపోవు. వీటిని గడియారాలలోనూ, సున్నితమైన త్రాసులలో; విద్యుత్పరికరాలలోనూ ఉపయోగిస్తున్నారు ఎందుకంటే ఇవి అరగకుండా చాలకాలం మన్నుతాయి.

అల్యూమినం పూతపూసినట్టయితే ఇనుము తుప్పుపట్టదు. అల్యూమినం పొడిని లిథోగ్రాఫ్ సిరాలోనూ, పెయింటుగానూ ఉపయోగిస్తున్నారు

అల్యూమినం ఉపయోగాలు అనాటికీ హెచ్చుతున్నాయి ఈనాటి మనయోగాన్ని భవిష్యత్తులో అల్యూమినం యుగం అని పిలిచినట్టయితే అందులో అశ్చర్యం ఉండదు.

'కార్మికవర్గ ప్రాథమిక హక్కును రక్షించుకొనండి'

[శేష పేజీ తరువాయి]

బ్దాల క్రితం గుర్తింపబడిన యూనియన్లలోనూ ఎట్టి అంతస్థులేవు

(రేడు యూనియన్లలో బయటవారి ప్రవేశాన్ని నిషేధించు సదుపాయాన్ని మద్రాసులో జరిగిన 17 వ భారత కార్మిక సమావేశంలో చర్చించబడింది. ఆసమస్యపైఎ ఐ.టి.యు.సి ఈవిధంగా అభిప్రాయాన్ని వెలిబుచ్చింది:

ఏ విధంగానూ యూనియన్ నాయకత్వంపై కక్షతో వ్యవహరించు విధానం ఉండదని హామీ వారికిచ్చిన పక్షంలో, మన ఆర్థిక విధానంలో కొన్ని రంగాల్లో యూనియన్లలో తమ వ్యవహారాలను తాము నిర్వహించుకోగల్గిన, సరవడిన నాయకత్వమూ, కేడర్లూ ఉన్నదశకూ మనం చేరాము ఎ. ఐ. టి. యు. సి. అభిప్రాయ పడ్డున్నది (1) యూనియన్ నిర్వాహకుడెవరినీ బర్తరఫ్ చేయకూడదు. డిస్‌చార్జి చేయకూడదు; యూనియన్‌లో పదవిలో ఉన్నంతకాలంలోనూ ట్రాన్సఫరు చేయకూడదు. (2) బర్తరఫ్ చేయబడిన, లేక డిస్‌చార్జి చేయబడిన వర్కరుగాని తన పరిశ్రమ లేక వాణిజ్య రంగం యూనియన్‌లో బయటవానిగా పరిగణింపరాదు. (3) యూనియన్‌లో పదవులు నిర్వహించువానికి అతని పనికాలంలో నాల్గవవంతు ట్రేడ్‌యూనియన్ కార్యకలాపాలకు అనుమతి ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడమే అవుతుంది.

కేంద్రప్రభుత్వోద్యోగులపై ఛార్జిషీట్లు పెట్టడమూ, సస్పెండు చేయడమూ, శిక్షలు విధించడమూ జరిగింది. వారినింతవరకూ తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోలేదు ఉద్యోగులపట్ల ఉదారతతో వ్యవహరిస్తున్నట్లుగా ప్రభుత్వ ప్రకటనలు వెలువడుతున్నాయి. రెడ్ టేపిజంవల్ల పైతేనేమి, ట్రేడు యూనియన్ కార్యకర్తలపైనా, యూనియన్ పనిలో ఎక్కువగా పాల్గొనే వారిపైనా స్థానికాధికారులు గతాన్ని త్రవ్వి తమకక్షతీర్చుకోవాలన్న వాంఛవల్లనైతేనేమి, పెద్ద ఎత్తున ఉద్యోగులను భయపెట్టడం యింకనూ కొనసాగుతూంది. కొన్ని రాష్ట్రాలు, ముఖ్యంగా, ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబు రాష్ట్రాలు, చెప్పుకోదగినంతగా కూడా ఉద్యోగులపై కేసులు ఉపసంహరించనే లేదు. మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు యీ విషయంలో మెరుగుగా వ్యవహరించినవి. తమిళనాడు రాష్ట్రాలే విషయంలో మందకొడిగా కదిలుతున్నాయి.

అదేవిధంగా. కొన్ని ప్రదేశాల్లో, కొందరాధిపతులు తమ కివ్వబడిన ప్రత్యేకాధికారాలను కోల్పోకజాగుచేస్తున్నారు. చాలా ప్రదేశాల్లో సస్పెండు చేసిన కార్మికులకు 1960 జూలైనెల నలిసిన పైసా అలవెన్సు నివ్వనేలేదు.

సస్పెన్షన్‌లో ఉన్న కార్మికులను ఆఫీసు ఆవరణలో అడుగుపెట్ట నివ్వడంలేదు

గుర్తింపు ఉపసంహరణ

కేంద్రప్రభుత్వోద్యోగుల ట్రేడు యూనియన్ల గుర్తింపు ఉపసంహరించబడింది. రైల్వేల్లో అఖిలభారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య, దాని అనుబంధసంస్థల గుర్తింపు రద్దుచేయబడింది తపాలాతంతుల శాఖల మొత్తం 9 యూనియన్ల గుర్తింపు రద్దుచేయబడింది పౌర వైమానిక, ఇన్‌కంటాక్స్ శ